డి.వి.యస్.రాజు సమర్పించు
తిరుపతి ప్రొడక్షన్స్
సింహబలుడు
కె. రాఘవేంద్రరావు B.A.
డి.శ్రీరంగరాజు
1978
లక్ష్మీఫిలింస్

నటీ నటులు

నటరత్న శ్రీ యన్. టి. రామారావు

నటశేఖర సత్యనారాయణ

రావుగోపాలరావు * మోహన్‌బాబు

త్యాగరాజు * సారధి * మాడా

కాకరాల * పి జె. శర్మ

ఆనందమోహన్ * జగ్గారావు

రామదాసు * భీమరాజు * జగ్గు

జగదీష్ * సలీం

కుమారి వాణిశ్రీ

శ్రీమతి అంజలి

రమాప్రభ * జయమాలిని

హలం * పల్లవి * మాష్టర్‌రాము

మురళి * బేబీ వరలక్ష్మి

... పాటలు ...

పాట 1 రచన : వేటూరి సుందరరామమూర్తి

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, సుశీల

వాణి : ఏందమ్మో చురుక్కుమంది
ఏదేదో కలుక్కుమంది
కన్నేదో చిటుక్కుమంటూ
కాటేస్తే కసుక్కుమంది
ఇదేం తాకిడి అబ్బబ్బబ్బ ఇదేం రాపిడి

రాజు : ఏందబ్బో మగాణ్ణంది
నా దెబ్బ చూడమంది
తీగ నేనులాగగానే
డొంకంతా బైటపడ్డది
ఇదేం తాకిడి అమ్మమ్మమ్మ ఇదేం రాపిడి ॥ఏందమ్మో॥

వాణి : ఆ చూపు సోకితే చుర చుర
నన్ను నమిలేసినట్టుంది కరకర
ఆ చెయ్యి తాకితే సలసల
ఒళ్ళు మెలిదిరిగిపోయింది గిలగిల ॥ఏందమ్మో॥

రాజు : నీ ఎత్తు తెలిసింది పిల్లో
ఆ కత్తి నీ కెందుకమ్మో
మెలిదిరిగి పోతుంటే నువ్వు
చలి పెరిగిపోతుంది నాకు ॥ఏందమ్మో॥

వాణి : ఇది వింత కవ్వింత ఎదలోతు సలపరింత

రాజు : మగగాలి సెగలోన దిగుతుంది తిమ్మిరంత

రాజు : నువ్విలికి పకుతుంటే ఎలా కిలా
నేనుడికి ఉడికి పోతున్నా విలా విలా
నీ గాలి కొడుతుంటే ఇలా ఇలా
నీ గాలి మళ్ళిందే ఇలా ఇలా

వాణి : నా గుండె జదిరింది తల్లో
నా గుట్టు చెదిరింది అమ్మమ్మో
ముట్టుకుంటే చాలు నువ్వు
ముచ్చెమట పడుతోంది నాకు

రాజు : అది అంతే ఇది ఇంతే పడుచోళ్ల వరసవింతే

వాణి : ఇక చాలు సరసాలు తెలిసింది సంగతంత ॥ఏందమ్మో॥

పాట 2

రచన ; వేటూరి సుందరరామమూర్తి
పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం, సుశీల

రాజు : చూపుల్తో ఉడకేసి - సోకుల్తో తడిచేసే
బందకేసి ఉతికేసాలే తకమానతక.... కినమానతక....
కొండమీద ఆరేస్తాలే

వాణి పాలెల్లో పారేసి - కౌగిట్లో కాగేసి
కోకలన్ని ఉతికేసాలే తకమాన తిక కిన మాన తక
నీ గుండెమీద ఆరేస్తాలే

రాజు కోకచాటు నీ సోకులు చూస్తుంటే
కోరిక మారాకు లెన్నో వేస్తుంటే
తడిసీ తడవని అందం - తడిపి ఆరవెయ్యాలని
తడిమి తడిమి చూడాలని వున్నది -

వాణి : నీ జాణతనం చూస్తుంటే - ఆ జానపదం వింటుంటె
నీలో నాలో ఒకటే కోరిక బుసగొడుతుంటే -
కలవరింత లెన్నాళ్ళులే - కలుసుకుంటే నూరేళ్లలే

వాణి : అందనోడు చందమామ అవుతుంటే -
అందినోడు మేనమామ నేనంటే -
సరసాలాడే నీతో - వరస కలువు కోవాలని
తడి గుడిసె కట్టాలని వున్నది.

రాజు : నీ ఆడగాలి వీస్తుంటే - నా వేడి ఎక్కువౌతుంటే
నింగి నేలా మనలో కౌగిలింత కొస్తుంటె
పలకరింత లెన్నాళ్లలె - మన - పులకరింత శానాళ్ళులే....

పాట 3

రచన : వేటూరి సుందరరామమూర్తి
పాడినవారు : బాలసుబ్రహ్మణ్య , యల్. ఆర్. ఈశ్వరి

సింగి : సన్నజాజిలోయ్ ; కన్నెమోజులోయ్ ;
అల్లి బిల్లి సంతలోన పిల్లగాలి జాతరాయె తళుకు బెళుకు కనవేరా
పొలవెల్లి పుంతకాడ పైటకొంగు జారిపోయె - పడుచు
గొడవ వినవేరా

రాజు : సన్నజాజులోయ్ ! కన్నెమోజులోయ్ !
కన్ను కన్ను గీటుకుంటే సన్న సన్న మంటరేగే - కలికి
చిలుక యిటురావే
ఒళ్లు ఒళ్లు మోటుకుంటే వగలమారి సెగలు పుట్టె - వలపు
పిలుపు వినిపోవే

సింగి : బానిసగా వచ్చావు ! నన్నే నీ బానిసగా చేసుకున్నావు
మగతనం చూపావు ! నాలో ఆడతనాన్ని నిద్రలేపావు

సింగి : రేయి తెల్లారి చల్లారి పోతుందిరా రా రా రా నా దొరా
తీగ అల్లాడి మల్లాడి పోతుందిరా రా రా సుందరా

రాజు : ఒకటున్నది నీలో ఒడుపున్నది నాలో
వున్నది లేనిదీ తెలుసుకో....

సింగి : మెరుపున్నది నాలో ఉరుమున్నది నీలో
అది నీదనీ ఇది నాదని మరచిపో....

రాజు : ఈ ద్వీపానికి దీపానికి నువ్వు
ఈ లంకకే నెలవంక నువ్వే -

మల్లె పువ్వంటి రవ్వంటి మనసుందిలే మగతోడుందిలే
చింత చిగురంటి పొగరుంది వగరుందిలే సెగరేగిందిలే

సింగి : వలపున్నది నాలో వలపున్నది నీలో
ఆ పట్టు నీ ఈ విడుపు నీ కోరుకో

రాజు : సగమున్నది నాలో సగమున్నది నీలో
రెంటినీ జంటగా మలుచుకో -

పాట 4 రచన : వేటూరి సుందరరామమూర్తి
పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం, సుశీల

రాజు : ఓ చెలీ చలీ చలీ ఇవి ఏమి మంటలే

వాణి : నా ప్రియా చలిగిలి మన ప్రేమమంటలే

రాజు : నడిరేయిలో ఏదో ఏదో తొలి హాయిరేగేలే

వాణి : అందమైన ఆకలికోరే కౌగిలీ

రాజు : ఆపలేని నా చలి తీర్చవే చలీ

రాజు : నేనే గువ్వనై నాను నువ్వే గూడువై
తోడుగా నీడగా ఈడుగా జోడుగా నువ్వుంటే చాలులే

వాణి : గుడిలో గంటగా నా ఒడిలో జంటగా
నీవు నా ప్రాణమై నేను నీ దాననై మనముంటే చాలులే

వాణి : నువ్వే కన్నులా నా నువ్వే వెన్నెలా
నింగినై పొంగనా తారనై చేరనా ఇక నీలో నీవుగా

రాజు : ఎదలో కోరిక నా ఎదుటే తీరగ
అందమే పండగా బంధమై వుండనా ఇక నేనే నీవుగా

పాట 5 రచన : వేటూరి సుందరరామమూర్తి
పాడినవారు : సుశీల

ఈ గంట గణగణ మోగాలి
ఆ కోట గజగజ లాడాలి
సింహబలుడు గర్జించాలి
ప్రళయ తాండవం చెయ్యాలి
రాతిబొమ్మ రాజరికం ఈ జాతిని బలిచేస్తుంటే
రాతిగుండె పెద్దరికం నీతిని వెలివేస్తుంటే
దైవం బ్రతికే వుంటే
ధర్మం మిగిలే వుంటే ॥ఈ గంట॥


నెత్తురు చిందిన ఉన్మత్తుల వెనుకత్తులు విరగాలి
ధర్మదేవతను చెరబట్టిన దుర్మార్గం అంతంకావాలి
మా అడుగులే అగ్గి పిడుగులై
అన్యాయం భగ్గున మండాలి
అధర్మం భస్మం కావాలి.
స్వామి ద్రోహాల జన విద్రోహాల
రక్త దాహమిక సాగదు
దనుజ విభంజన ప్రళయ ప్రభంజన
ధర్మ చక్రమిక ఆగదు
నరక పాలనను నరక యాతనకు
ఇది నా అంతిమ గీతం
ఇది నాదు ఆర్తనాదం ఇది నా అగ్నిగీతం
ఇదే సుప్రభాతం –

సాంకేతిక నిపుణులు:

సమర్పణ	:	డా॥ డి. వి. యస్. రాజు	దుస్తులు		వి. యస్. గాంధి
రచన	:	డి. వి. నరసరాజు	మేకప్		యమ్. అర్జునరావు
పాటలు	:	వేటూరి సుందరరామమూర్తి	నృత్యం	:	సలీమ్
సంగీతం	:	యం. యస్. విశ్వనాథన్	స్టంట్సు	:	మాధవన్
కెమెరా	:	కన్నప్ప, ప్రకాష్	ప్లేబాక్	:	బాలసుబ్రహ్మణ్యం, సుశీల, యల్. ఆర్. ఈశ్వరి, యం. యస్. విశ్వనాథన్
కళ	:	భాస్కరరాజు			
కూర్పు	:	మార్తాండు	నిర్వహణ	:	డి. బలరామరాజు, ఆర్. విజయరామరాజు

నిర్మాత : డి. శ్రీరంగరాజు   డైరెక్షన్ : కె. రాఘవేంద్రరావు, బి. ఎ.

శ్రీ పద్మనాభ, విజయవాడ-3.


డి.వి.యస్.రాజు
తిరుపతి ప్రొడక్షన్స్
సింహబలుడు
కె. రాఘవేంద్రరావు B.A.
డి. శ్రీరంగరాజు